బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ కట్

- ఇబ్బందులు పడుతున్న వినియోగాదారులు
- పట్టించుకోని అధికారులు

ఎస్ఎస్‌తాద్వాయి: మండలంలో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ వారం రోజుల నుంచి నిలిచిపోయింది. సిగ్నల్ లేకపోవడంతో వినియోగాదారులు ఇబ్బందులు పడుతున్నారు. వినియోగాదారుల సెల్ ఫోన్లు మూగబోయాయి. వారం రోజుల నుంచి సిగ్నల్ నిలిచిపోయిన అధికారులు మాత్రం పునరుద్ధరణకు చర్యలు తీసుకోవడంలేదు. ప్రస్తుతం చాలా మంది ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా చెల్లింపులు చేసే వారే ఉన్నారు. బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ లేకపోవడంతో చెల్లింపులకు ఇబ్బందులు పడుతున్నామని వినియోదారులు వాపోతున్నారు. సిగ్నల్ కోసం ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం కార్యాలయాలకు బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్



జరుగుతుంది. సిగ్నల్ లేకపోవడంతో కార్యాలయంలో ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయి. పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు సిగ్నల్‌లేక ఆన్‌లైన్ పని చేయపోవడంతో వెనుతిరిగి వెళ్లాల్సి వస్తుంది. ఆధార్ కార్డు, సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకునేందుకు కూడా నెట్‌వర్క్ లేక దరఖాస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బీఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి సిగ్నల్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని వినియోగాదారులు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం..



బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ లేక ఇబ్బంది పడ్సాలి వస్తుంది. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. నా వద్దకు తాటి కల్లు కోసం వచ్చిన వారు గూగుల్‌పే, ఫోన్‌పే ద్వారా డబ్బులు చెల్లించేవారు. సిగ్నల్ లేక ఇబ్బంది పడుతున్నారు. సిగ్నల్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి.

– బొనగాని శ్రీనివాస్, గంగారం

వర్షాలు కురవాలని జలాభిషేకం



పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

గోవిందరావుపేట: వర్షాలు కురవాలని పంటను సమృద్ధిగా పండాలని మండల కేంద్రంలో సోమవారం గ్రామ దేవతలకు గ్రామస్తులు జలాభిషేకం చేశారు. వరుణుడు కరుణించి వర్షాలు పడాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు మాచినేని రాజారావు ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు ఆలయానికి చేరుకోని మంగళ వాయిద్యాలతో వాగులో పూజ కార్యక్రమాలు చేసి నీటిని తీసుకోని వచ్చి గోవిందరాజుల స్వామి, బొడ్రాయి వద్ద దేవత మూర్తులకు జలాభిషేకం చేసి పూజ కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు పెద్దలు మాచినేని బాబురావు, సాంబయ్య, కొమ్మరాజు, సత్యనారయణ, ఆలూరి శ్రీను, హన్మంతరావు, రవి, పాలడగు ఉమ మాహేశ్వరరావు, రాధ, చింతల సత్యనారయణ రెడ్డి, జయ ప్రకాశ్, శివాజీ రైతు సోదరులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేటి నుంచి విద్యుత్ సరఫరాలో అంతరాయం

వాజేడు/వెంకటాపురం(కె): వాజేడు, వెంకటాపురం(కె) మండలాలకు నేటి(మంగళవారం) నుంచి ఆదివారం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డీఈ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమలాపురం నుంచి వెంకటాపురం(కె)కు వచ్చే 132 కేవీ విద్యుత్ లైన్‌లో అత్యవసర మరమ్మతులు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

కలెక్టర్‌కు సన్మానం



ములుగు: కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన టీఎస్ దివాకరను కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో సోమవారం ములుగు ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శిరుప సతీశ్, ఏళ్ల మదుసూధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

సీఐ, ఎస్సైలకు..



ములుగు: నూతనంగా ములుగు సీఐగా బాధ్యతలు స్వీకరించిన శంకర్, ఎస్సైగా బాధ్యతలు స్వీకరించి వెంకటేశ్వర్లును సోమవారం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురికి శాలువాలు కప్పి సన్మానించారు. స్థానిక సమస్యలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ములుగు జిల్లా మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన నాయకులు



ఏటూరునాగారం: ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తాజొద్దీన్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు వీసం నర్సయ్య తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం

భూపాలపల్లి అర్బన్: ప్రజాసమస్యలపైన సీపీఎం పార్టీ రాజీలేని పోరాటం చేస్తునే ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు పొలం రాజేందర్ అన్నారు. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు సోమవారం గడప శేఖర్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పోలం రాజేందర్ పార్టీ విశిష్టత పాఠం బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో కాని భారతదేశంలో కాని ఎర్రజెండాను అంతం చేయాలని అనేకమంది సామ్రాజ్యవాదులు పెట్టుబడిదారులు భూస్వాములు సంపన్నులు అనేక రకాల ప్రయత్నాలు చేశారన్నారు. అయినా అంతం చేయడం ఎవరి వల్ల కాలేదని, కాబోదని అన్నారు. ఎర్రజెండానే పేదలకు అండ అని అన్నారు. ఎర్రజెండా పార్టీలే ప్రజా సమస్యల పరిష్కారానికి ముందు ఉంటాయని తెలిపారు. బూర్జవ పార్టీలు పెట్టుబడిదారులు ప్రజల శ్రమని దోచుకుని లాభాలు ఘటిస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండాకు ఆదరణ పెరుగుతుందని అదే విధంగా దేశంలో కూడా సీపీఎం పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య, వంగాల విజయ లక్ష్మి, ఆకుదారి రమేష్, మేకల మహేందర్, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల విరాళం

మల్హర్: మండలంలోని తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో 1993–94 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు సోమవారం రూ.15,116 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యాబుద్దులు నేర్పిన పాఠశాల రుణం తీర్చుకోవాలనే సంకల్పం చేసుకోని డబ్బులు సేకరించి, పాఠశాలకు అందించిటనట్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్క భాస్కరావు, పూర్వ విద్యార్థులు కోడిమ్యాల భాస్కర్, పైడాకుల సంపత్, రమేశ్, బొంతల రాజు, కుంట సది, గద్దెపల్లి రమేశ్, బుర్ర శ్రీను, పులిగంటి రామన్న, బండి రాజశేఖర్, వేముల సదానందం తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ములుగు: ఆసక్తి ఉన్న విద్యార్థులు క్రీడా పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ టీఎస్.దివాకర్ సూచించారు. కలెక్టర్‌లోని తన చాంబర్‌లో కలెక్టర్ ప్రభుత్వం తరపున హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశానికి గానూ ఏర్పాటు చేసిన ఎంపిక వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న జిల్లా స్థాయిలో నిర్వహించనున్న ఎంపికకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా క్రీడల అధికారిని ఆదేశించారు. ఇతర వివరాలకు విద్యార్థులు సెల్ నంబర్ 9849011113లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి తుల రవి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

ఏటూరునాగారం: మండల పరిధిలోని శంకరాజుపల్లి గ్రామానికి చెందిన గిరిజనులు సోమవారం తమకు ఇంటిస్థలాలు కేటాయించాలని కోరుతూ ఐటీడీఏ పీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతం నుంచి గిరిజనేతరులతో కలిసి ఉండటం వల్ల తమ పిల్లలు ఉన్నత చదువులు చదివిన ఆదివాసీ గిరిజనులు అని గుర్తింపు లేకుండా పోయిందని అన్నారు. ఐటీడీఏ నుంచి వచ్చే నిధులు, సబ్సిడీలు, ఉద్యోగ అవకాశాలు, రిజర్వేషన్లు కోల్పోతున్నామని అన్నారు. ఆదివాసీలమంత కలిసి ఆదివాసీగూడెం ఏర్పాటు చేసుకునేందకు ఇంటి స్థలాలు కేటాయించాలని



మాట్లాడుతున్న గిరిజనులు

కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తాటి నీలాద్రి, తల్లడి రమేష్, యానక కృష్ణ, కొండయ్య, లక్ష్మయ్య, సమ్మయ్య, పెద్దబాబు, నాగేష్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూమిని గిరిజనులకు ఇవ్వాలి

వెంకటాపురం(కె): భోదాపురంలో గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని గుడిసెలు వేసుకున్న గిరిజనులకు ఇవ్వాలని తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్‌కు సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గ్యానం వాసు మాట్లాడుతూ.. ఇళ్ల లేని నిరుపేద గిరిజనులకు ప్రభుత్వ భూమిని కేటాయించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు స్పందించడం లేదన్నారు. దీంతో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకోవాల్సి వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపేద గిరిజనులకు భూమి



వినతిప్రతం అందజేస్తున్న నాయకులు

కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి శ్రీను, కృష్ణ, పండా శ్రీను తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు



క్రీడలను ప్రారంభిస్తున్న యాప సాంబయ్య

ఎస్ఎస్‌తాద్వాయి: స్పోర్ట్స్ పాఠశాలల్లో ప్రవేశాలకు మండల స్థాయి క్రీడాకారుల ఎంపికను మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. క్రీడా పోటీల ఎంపిక కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ ఎంఈఓ యాప సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. 4వ తరగతి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పలు రకాల ఆటలలో పోటీలను నిర్వహించారు. ఇందులో 12 మంది విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారని సాంబయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రేగా కేశవరావు, పాఠశాల హెచ్ఎం పద్మ, పీడీలు లక్ష్మీనారాయణ, సమ్మయ్య, సతీష్, సునీత, స్వామి పద్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

వెంకటాపురం(ఎం): మండలంలోని పాలంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2006–07 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, సూరయ్య, రవీందర్, నర్మదా, శోభారాణి, శారదలను శాలువాలతో సత్కరించారు. పాఠశాలలో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు ఒకరినొకరూ అప్యాయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థులు ఎలగొండ సుభాష్, మార్కేండయ, చిరంజీవి, రమేష్, నిజాముద్దీన్, నరేష్, సందీప్, మహేందర్, కవిత, సుస్మిత, మాధవి, మమత పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

మల్హర్: ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు అన్నారు. మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షత సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. గ్రామాల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి



ఏటూరునాగారం: విద్యార్థులతో ర్యాలీ చేస్తున్న ఉపాధ్యాయులు



వెంకటాపురం(కె)లో..

ఏటూరునాగారం: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని హెచ్ఎం మల్లయ్య అన్నారు. మండల పరిధిలోని రామన్నగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో బాల రక్ష భారత్ స్వచ్ఛంద సంస్థ, విద్యాశాఖ ములుగు ఆధ్వర్యంలో సేఫ్ బ్యాక్ టూ స్కూల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలల రక్ష ప్రతినిధి రమేష్, ఉపాధ్యాయులతో పాటు తదితరులు ఉన్నారు.

వెంకటాపురం(కె) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సేఫ్ బ్యాక్ టూ స్కూల్ కార్యక్రమాన్ని బాలల రక్ష భారత్ స్వచ్ఛంద సంస్థ, విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మండల కేంద్రంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హెచ్ఎం జీవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ.. బడీడు పిల్లాలను బడిలో చేర్పించాలని అన్నారు. అందరు చదవాలి, అందరు ఎదగాలి బాల బాలికల వ్యతాసం చూపకుండా పిల్లలందరిని పాఠశాలకు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల రక్ష భారత్ ప్రతినిధి శ్రీకాంత్, ఉపాధ్యాయులు జయరామ్, హరిసింగ్, శ్రీరామ్మూర్తి తదితరులు ఉన్నారు.

పాఠ్యపుస్తకాల గది సీజ్



సీజ్ చేస్తున్న ఎంఈఓ శ్రీనివాసులు

ములుగు రూరల్: జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో పాఠ్యపుస్తకాలు అమ్ముతుండగా ఏబీవీపీ నాయకులు ఫిర్యాదు చేయడంతో ఎంఈఓ శ్రీనివాసు వెళ్లి గదిని సోమవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మమాంక్‌యాదవ్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనీఫాం అధిక ధరలకు అమ్ముతూ నిరుపేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు పాఠశాలలపై అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. అధిక ఫీజుల నియంత్రణ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరిక జశ్వంత్, శ్రీతన్, అఖిల్, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు ఎంపికలు

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశాలకు నేటి నుంచి ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ గొంది దివాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్‌లో చేరేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థులు మండల విద్యావనరుల కేంద్రానికి సకాలంలో రావాలని సూచించారు. ఇందుకు గాను 2023–2024 అకాడమిక్‌లో 3వ తరగతిలో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. పుట్టిన తేదీ 1సెప్టెంబర్ 2015 నుంచి 31ఆగస్టు 2016 మధ్యన జన్మించి ఉండాలని తెలిపారు. స్టడీ సర్టిఫికెట్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లతో సెలక్షన్స్‌కు హాజరుకావాలని కోరారు.

ఎల్‌ఓసీ అందజేత

మల్హర్: మండలంలో నాచారం గ్రామానికి చెందిన మహమ్మద్ సిద్దిక్ ఊపరితిత్తులకు సంబంధించిన అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సాయం కోసం కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.50 వేలు ఎల్ఓసీ మంజూరు చేయించి మంత్రి శ్రీధర్‌బాబు ఆస్పత్రి సహయకుడి ద్వారా సోమవారం ఎల్ఓసీ పత్రానికి కుటుంబ సభ్యులకు అందించారు.

గుట్కా ప్యాకెట్ల స్వాధీనం



గుట్కా ప్యాకెట్లు, నిందితులను చూపిస్తున్న ఎస్సై



నిందితుడిని చూపుతున్న పోలీసులు

వాజేడు: మండల పరిధిలోని మండపాక గ్రామం వద్ద భారీగా గుట్కాను సోమవారం స్వాధీనం చేసుకున్నట్లు వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండపాక గ్రామంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి పారిపోతున్న ఐదుగురు వ్యక్తులు పగిడాల సాయిబాబు, చిడంపల్లి నర్సింహరావు, వంగరి సమ్మయ్య, బత్తిన రవి, కావిరి రాంబాబులను పట్టుకోవడంతో పాటు వారి వద్ద ఉన్న గుట్కాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరందరిది మండపాక గ్రామం అని పేర్కొన్నారు. అలాగే మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఆటో, హోండా షైన్ మోటార్ సైకిల్‌పై వస్తున్న నలుగురు వ్యక్తులు తాండ్ర పల్లి సతీశ్, ఎర్రావుల మహేష్, పానెం ముఖేష్ మరో వ్యక్తి పోలీసులను చూసి పారి పోతుండగా వారిని పట్టుకున్న పోలీసులు వారి వద్ద ఉన్న గుట్కాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను, గుట్కాను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న గుట్కా విలువ రూ.53458 ఉంటుందని తెలిపారు.

పేరూరు, ధర్మవరం గ్రామాల్లో..

మండల పరిధిలోని పేరూరు, ధర్మవరం గ్రామాల్లోని దుకాణాలపై పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేరూరుకు చెందిన ఎర్రావుల వేణు వద్ద రూ.950 విలువ చేసే గుట్కా ప్యాకెట్లు, ధర్మవరం గ్రామానికి చెందిన తునికి సందీప్ వద్ద రూ.2720 విలువ చేసే గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వీరిద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు.

గొత్తికోయగూడెంలో వైద్యశిబిరం



వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

వెంకటాపురం(ఎం): మండలంలోని బుర్గుపేట శివారులో గల ఊట్లతోగు గొత్తికోయగూడెంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 118 మందిని పరీక్షించి 29 మంది నుంచి రక్తనమూనాలు సేకరించారు. అనారోగ్యంగా ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బాలింతలకు, చిన్నారులకు టీకాలు వేశారు. సీహెచ్ఓ సదానందం, హెల్త్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఏఎన్ఎంలు అనురాధ, వజ్ర, ఆశవర్కర్లు రజిత, కవిత, వినోద, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: హైదారాబాద్ రవీంద్ర భారతిలో జూలై 7న నిర్వహించే దండోర రజతోత్సవాలకు జిల్లా నుంచి మాదిగలు, మాదిగ ఉపకులాల వారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రేనుకుంట్ల కొమురయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దండోర రజతోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరయ్య, శ్రీధర్, రాజేందర్, ఉమ, రాధ తదితరులు పాల్గొన్నారు.